| S.No | Item | Details |
|---|---|---|
| 1. | Activity details | BLOOD DONATION CAMP |
| 2. | Date of Activity | 05.08.2024 |
| 3. | No of Volunteers participated | 20 |
| 4. | No. of Other Participants | 20 |
| 5. | Brief note about activity | Students donated blood |

**Blood Donation Camp**



# సాక్షి
## తూర్పుగోదావరి

మంగళవారం । 6 । ఆగస్టు । 2024








## ఆర్ట్స్ కళాశాలలో రక్తదానం శిబిరం

కంబాలచెరువు: స్థానిక ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో రెడ్ క్రాస్, ఎన్సీసీ, ఎన్ఎస్ఎస్ విభాగాల ఆధ్వర్యంలో సోమవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఇండియన్‌బ్యాంక్ 118వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా రాజమహేంద్రవరం జోన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ ఆర్‌కె రామచంద్ర మాట్లాడుతూ రక్తదానం చేసిన విద్యార్థులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఇండియన్ బ్యాంక్ జోనల్ మేనేజర్ పీఎస్ఎస్ సుధాకరరావు మాట్లాడుతూ రక్తదాన ఆవశ్యకతను విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా కొన్ని డస్ట్ బిన్లను కళాశాలకు బహూకరించారు. కార్యక్రమంలో ఇండియన్ బ్యాంక్ లాలాచెరువు బ్రాంచ్ మేనేజర్ కె.మౌని, ఎన్సీసీ, ఎన్ఎస్ఎస్, రెడ్ క్రాస్ సమన్వయకర్తలు లెఫ్టినెంట్ బాషా, బి.మల్లికార్జున, ఎ.రవితేజ పాల్గొన్నారు.



ఈనాడు
తూర్పుగోదావరి
మంగళవారం ఆగస్టు 6, 2024


# విద్యార్థుల రక్తదానం

**దేవీచౌక్, న్యూస్‌టుడే:** ఇండియన్ బ్యాంక్ 118వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా సోమవారం రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో రక్తదాన శిబిరం ఏర్పాటుచేశారు. కళాశాల రెడ్‌క్రాస్, ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ విభాగాలకు చెందిన విద్యార్థులు, బ్యాంకు ఉద్యోగులు, అధ్యాపకులు 30 మంది రక్తదానం చేశారు. ఈ సందర్భంగా బ్యాంక్ జోనల్ మేనేజర్ పీఎస్ఎస్ సుధాకర్‌రావు, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రామచంద్రరావు మాట్లాడారు. అనంతరం కళాశాలకు బ్యాంకు తరుపున ప్లాస్టిక్ డబ్బాలు అందించారు. కార్యక్రమంలో బ్యాంక్ లాలాచెరువు శాఖ మేనేజర్ కె.మౌని, ఎన్‌సీసీ సమన్వయకర్త లెఫ్టినెంట్ ఈసూబ్ బాషాషేక్, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త డాక్టర్ బి.మల్లికార్జున, రెడ్‌క్రాస్ సమన్వయకర్త జి.రవితేజ, డాక్టర్ జె.సురేష్, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.



**కార్యక్రమంలో రక్తదానం చేస్తున్న విద్యార్థి**